



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
సోమవారం | 30 జూన్ 2025 | పేజీలు 8

## ఏడాదిలో నెరవేర్చిన ప్రతి హామీని..
# ప్రతి ఇంటికెళ్లి చెప్పండి



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ కార్యాచరణ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధినాయకత్వం మొదలుకుని పార్టీ కార్యకర్త వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నెల రోజులు చేపట్టేలా టిడిపి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. దీనికి సన్నాహాక సమావేశంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పరిశీలకులతో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ఏడాది కాలంగా ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసింది. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. ప్రత్యర్థులు రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టేలా అమలు చేస్తున్న కుట్రలను కూడా ప్రజలకు వివరించాలి. విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్తామని ఎన్నికల ముందు తాను, పవన్ కళ్యాణ్ మాటిచ్చాం. ప్రజలు నమ్మి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయాన్ని కట్టబెట్టారు. నమ్మి ఆదరించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనపై ఉంది.” అని చంద్రబాబు వెల్లడించారు.





### ప్రజల్లోకి వెళ్లడానికి నామోషీ వద్దు

‘ప్రజల్లోకి నామోషీ లేకుండా వెళ్లి ప్రభుత్వం చేసిన పనుల్ని వివరించండి. చేసిన పనులు చెప్పడంతో పాటు.. అమలు కాని పనులు ఎందుకు కాలేదో చెప్పాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. ప్రజలకు ఎంత అందుబాటులో ఉంటే వారు అంతగా ఆదరిస్తారు. పని చేయడం ఒక ఎత్తు.. జనానికి అందుబాటులో ఉండటం మరొక ఎత్తు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థులు దౌర్జన్యాలు చేసినా ప్రజలు కూటమికి అండగా నిలబడ్డారు. నిర్మొహమాటంగా

మిగతా 3లో



ఏడాదిలో నెరవేర్చిన ప్రతి హామీని.. ప్రతి ఇంటికెళ్లి చెప్పండి

మనం చేసిన మంచిని చెప్పండి... వైసీపీ కుట్రలను వివరించండి

ప్రజలకు అందుబాటులో ఉంటే ఆదరణ లేకుంటే గుడ్‌బై చెప్పేస్తారు

ప్రతి ఒక్క ఎమ్మెల్యేతో మాట్లాడి మంచి చెడులు వివరిస్తా

ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పొరపాట్లుంటే సరి చేసుకుందాం

ప్రభుత్వ కొనసాగింపుతోనే అభివృద్ధి... కళ్ల ముందున్న వాస్తమిది

కార్యకర్తలను మరువొద్దు: అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు

టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపిలు, పరిశీలకులతో ‘సుపరిపాలనలో తొలిఅడుగు’

నెల రోజుల పాటు ప్రజల్లో ఉండాలని నేతలకు ఆదేశం

# రాస్తారోకో నిర్వహించిన కరేడు రైతులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: అడుగడుగునా పోలీసులు అడ్డుకున్నప్పటికీ కరేడు ప్రజలు ఆదివారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బీసీవై పార్టీ నేత రామచంద్రయాదవ్ నాయకత్వంలో కరేడు జనం పెద్ద ఎత్తున ఆందోళనకు తరలివచ్చారు. కరేడు గ్రామంలో 4555 ఎక రాల వ్యవసాయ భూమిని ఇండోసోల్ సోలార్ పరిశ్రమల ఏర్పాటు కోసం భూసేకరణ చేస్తున్నట్లు కలెక్టర్ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేశారు. రెండు పంటలు పండే తమ భూములను పరిశ్రమల ఏర్పాటు కోసం ఇవ్వడాన్ని ప్రజలు వ్యతిరేకించారు. జాతీయ రహదారిపై రాస్తారోకోకు పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులును శనివారం అదుపులోకి తీసుకున్నారు. కరేడు గ్రామ పంచాయతీలోని వివిధ గ్రామాల్లో పోలీసులు మోహరించారు. రామ చంద్రాయాదవ్‌ను కరేడు రాకుండా నిరోధించడానికి ప్రయ త్నించారు. కరేడుకు వెళ్ళకూడదు అంటూ విజయవాడ లోనే పోలీసులు ఆయనకు నోటీసులు అందించారు. కరేడు రావడానికి ముందు శనివారం రాత్రి ఆయన విజయవాడలోనే బస చేశారు. పోలీసులను లెక్కచేయ కుండా రామచంద్ర యాదవ్ కారులో ఉలవపాడు పక్క నే ఉన్న ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండకు వచ్చారు. కరేడు రాకుండా అతనిని అక్కడే అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఆయన తప్పించుకొని మన్నేరులో





పడవ ప్రయాణం ద్వారా కరేడుకు చేరుకున్నారు. వేలాదిమంది ప్రజలు కరేడు రోడ్డు ద్వారా హైవే వైపు నడక సాగిస్తుండగా పోలీసులు రామకృష్ణాపురం వంతెన వద్ద అడ్డుకున్నారు. అంతలో అక్కడికి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ రామకృష్ణయాదవ్‌తో మంతనాలు ప్రారంభించారు. ఒక దశలో ప్రజలు పోలీసుల మధ్య తోపులాటలు జరిగింది. పోలీసుల వాహనాలను అక్కడే అడ్డుకున్న ప్రజలు ఆ తర్వాత సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న జాతీయ రహదారి వద్దకు నడుచుకుంటూ ప్రదర్శనగా వెళ్లారు. పరిశ్రమలు వద్దు వ్యవసాయం ముద్దు అంటూ ఫ్లా కార్డులతో నినా దాలు చేశారు. జాతీయ రహదారిపై కొంతసేపు రాస్తారోకో నిర్వహించారు.దీంతో జాతీయ రహదారిపై రెండు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఆ తర్వాత ప్రజలు రాస్తారోకో విరమించారు. భూసేకరణపై ప్రజాగ్రహాన్ని ఉన్నతాధికారులకు తెలియపరస్తామని



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మహా న్యూస్ టివి ఛానల్ ఆఫీసుపై దాడి హేయమైన చర్య: వేల్పూరి శ్రీనివాసరావు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మహా న్యూస్ ఛానల్ పై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి హేయమైన చర్య అని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.ఆదివారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఛానల్ పై దాడి పట్ల కేసిఆర్,కే.టి.ఆర్.లు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.మహా న్యూస్ చైర్మన్ వంశీ కృష్ణ కు రక్షణ కల్పించాలని సిఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.1000 మంది ఫోన్ లను రహస్యంగా వినడం మహా నేరం కాదా అని ప్రశ్నించారు.

## వంతెన నిర్మాణ పనులు శరవేగం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండలంలోని కిళ్ళి పాలెం, కోనపాలెం, ప్రజ్ఞం, చెక్క వారి పాలెం, గ్రామ ప్రజలు మండల కేంద్రమైన నిజాంపట్నం కార్యాలయాలకు రావాలంటే ఎన్నో ఇబ్బందులు పడి నిజాంపట్నం వచ్చేవారు. అయితే కొమరవోలు, చెక్క వారిపాలెం మధ్య ములుగు కాలువపై వంతెన నిర్మిస్తే వారికి ప్రయాణం సులువుగా ఉంటుందని ఆలోచనతో గత ప్రభుత్వాలలో ప్రతిపాదనలు పంపినప్పటికీ అవి కొన్ని సంవత్సరాలు నుండి మరుగున పడ్డాయి అని చెప్పాలి. 2024 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ఎన్నికలు జరగక ముందు కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమక్షంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపి వంతెన నిర్మిస్తామని వారు ఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలలకే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో కొమరవోలు మరియు చెక్క వారి పాలెం మధ్య మురుగు కాలువపై వంతెన నిర్మాణానికి మరియు వంతెన నుండి రేపల్లె, నిజాంపట్నం ఆర్ అండ్ బి రోడ్డు కలుపుతూ ప్రధాన రహదారి ఏర్పాటుకు రూ 8 కోట్ల 50 లక్షలు వ్యయంతో వంతెన నిర్మాణ పనులు చేపట్టారు. ఆ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

## గోశాలకు పశుగ్రాసం వితరణ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పూరిమెట్ల గ్రామానికి చెందిన యువకులు గోశాలకు పశు గ్రాసంను అందచేశారు. గోశాలలో ఆవులకు గ్రాసం లేక ఇబ్బందులు పడుచున్నాయని తెలియటంతో గ్రసాని అందచేశారు. ఆ గ్రామానికి చెందిన హైందవ సేవ సమితి ఆధ్వర్యంలో యువత ఒక అర ఎకరాలో పచ్చి మోత ను కోసి ట్రాక్కు పచ్చి గడ్డిని సింగరకొండలో గల హరి హర గోకులం నకు తరలించారు. యువత మెడలో కాషాయం జెండాలు వేసి జై శ్రీ రామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ సింగరకొండకు బయలుదేరి వెళ్లారు. ఆవులకు గ్రాసం ఏర్పాటు చేసిన హైందవ సేవ సమితి సభ్యులను పలువురు అభినందించారు.

## వరిగడ్డి వామి దగ్ధం



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్త రెడ్డిపాలెంలో వరిగడ్డి వామి దగ్ధమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన ఏరువా విజయమ్మకు చెందిన వరిగడ్డి వామి దగ్ధం అయ్యింది. సుమారు రెండెకరాలలోని వరిగడ్డి దగ్ధమైనట్లు బాధితురాలు తెలిపింది. సుమారు 30వేలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు విజయమ్మ తెలిపింది. దరిశి నుండి వచ్చిన ఫైర్ ఇంజన్ మంటలను అదుపు చేసింది. పక్కన ఉన్న వరి గడ్డి వాములను అంటుకోకుండా ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు.

# రైల్వేస్టేషన్‌లో వసతుల్లేక ప్రయాణీకుల ఇబ్బందులు

- ప్లాట్ ఫామ్‌పై ఎండకు, వానకు వెతలు
- పట్టించుకోని రైల్వే అధికారులు





వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు రైల్వే స్టేషన్‌లో వసతులు లేక రైల్వే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధిలో భాగంగా రెండు ఫ్లాట్ ఫారంలు నిర్మించారు. గాని అక్కడ నిలుచుకునేందుకు ప్రయాణికులకు సౌకర్యం మాత్రం ఏర్పాటు చేయలేదు. ఒకటి రెండు ఫ్లాట్ ఫారంలపై ప్రయాణికుల కోసం షెడ్డు నిర్మించాల్సి ఉండగా అది కూడా నిర్మించలేకపోయారు. దీంతో ప్రయాణికులు రైలు కోసం వేచి ఉండాలంటే వానకు తడుస్తూ,ఎండకు ఎండుతూ ఉండాల్సిందే,రైలు దిగే సమయానికి వర్షం వస్తే ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం,అనేకమార్లు రైల్వే అధికారులకు ప్లాట్ఫాములపై రేకుల షెడ్డు నిర్మించాలని వినతులు అందించిన పట్టించుకోవడలేదని ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.అవసరం లేని ప్రహరీ గోడ నిర్మాణం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తూ గోడ నిర్మాణం పేరుతో గత కొన్ని నెలలుగా రైలు రెండో నెంబర్ ప్లాట్ఫామ్ పై నిలుపుదల చేస్తున్నారని ఇందుమూలంగా ప్రయాణికులు రైలు దిగి రావాలంటే ఇబ్బందులకు గురవుతున్నారని,ఈ సందర్భాల్లో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటన కూడా ఉన్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. ప్లాట్ఫా ములపై నీడ కోసం షెడ్లు నిర్మించాల్సిన అవసరం ఉందని అదేవిధంగా ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ పై రైలు నిలిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మలేరియా అంతం-మన పంతం: ఉమాకాంత్





అమృతలూరు, భట్టిప్రోలు మేజర్‌న్యూస్: అమృత లూరు మండలంలోని అమృతలూరు జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాల యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తినిరీక్షణరావు సహాయ సహకారాలతో మలేరియా మాసోత్సవాలపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు.1897 ఆగస్టు 20వ తేదీన సికింద్రాబాద్ లో జరిగిన పరిశోధనలో సర్ రోనాల్డ్ రాస్ అని మిలిటరీ వైద్యులు దోమ కాటు ద్వారా మలేరియా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని తెలిపారు. దోమలు తమ గుడ్లను నీటిలో పెడతాయని గుడ్లు పెద్ద దోమగా మారడానికి ఎనిమిది నుంచి పది రోజుల సమయం పడుతుందని, కనుక ప్రజలు వారానికి ఒకసారి అనగా శుక్రవారం డ్రైడేగా పాటించుట ద్వారా దోమ యొక్క పుట్టుకనే నిర్మూలించవచ్చునని తద్వారా దోమల సంఖ్య తగ్గి వ్యాధుల వ్యాప్తి తగ్గడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మలేరియా మరియు డెంగ్యూ వ్యాధిని కలిగించే దోమలు మన ఇంటి లోపల పెరుగుతాయని కనుక ప్రజలు నీటి నిల్వలను వారానికి ఒకసారి చెక్,క్లీన్,కవర్ విధానం ద్వారా పరిశీలించుకుని నీటి నిల్వలను మార్చుకొనుట ద్వారా దోమల యొక్క ఉత్పత్తిని తగ్గించవచ్చునని తెలిపారు. 2030 నాటికి మలేరియా నిర్మూలన లక్ష్యమ్ సాధించాలంటే ప్రజలలో ఈ వ్యాధుల పట్ల అవగాహన మరియు వారి భాగస్వామ్యం ఎంతైనా అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతను అలవర్చుకొనవలెనని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాట్రగడ్డ శ్రీనివాసరావు, అమర్తలూరు పి.హెచ్. సి.ఆరోగ్య విస్తరణాధికారి కొల్లిశ్రీనివాసరెడ్డి, ఆరోగ్యపర్యవేక్షకులు పుట్టగుంట శ్రీనివాసరావు,డిప్యూటీ పారామెడికల్‌ఆఫీసర్ బాబు, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, ఆరోగ్య కార్యకర్త మేకశంకరప్రసాద్,హెల్త్ సెక్రటరీ బేబీప్రసన్న,ఆశా కార్యకర్తలు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని మానవహారంతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నగదు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: ఇటీవల మండల పరిధిలోని ధూళిపూడి సౌత్ గ్రామ పంచాయితీ శివారు వాకావారిపాలెంలో చోటుచేసికొన్న అగ్నిప్రమాదంలో ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోయి కట్టుబట్టలతో ఉన్న బాధితులు ధూళిపూడి వెంకటేశ్వరరావు, ధూళిపూడి నాగవెంకటతేజ, ధూళిపూడి గోపి అంజిబాబు, ధూళిపూడి వెంకటనాగసాయిలకు బీసీ సంక్షేమ సంఘం, గౌడ సంక్షేమ సంఘం సంయుక్తంగా సమకూర్చిన ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆదివారం పలువురు బీసీ సంఘ నాయకులు బాధితులను పరామర్శించి, అగ్ని ప్రమాదాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్ళి బాధితులకు పక్కా గృహ నిర్మాణం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రేపల్లె నియోజక వర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోర్ల వెంకటకృష్ణ, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, పల్నాడు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యామా మురళి, గ్రామ ఉపసర్పంచ ధూళిపూడి సామ్రాజ్యం, గౌడ సంఘ నాయకులు కుక్కల రాంప్రసాద్, పీటా తేజ, వాకా శ్రీకాంత్, విచారపు రాఘవయ్య, ధూళిపూడి శివ, ఏమినేని కోటేశ్వరరావు, వాకా మోహన్‌కృష్ణ, శివ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావును కలసిన టిడిపి నేతలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మంగళగిరిలో రాష్ట్ర టిడిపి కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును సంతనూతపాడు మండల టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి సురేష్ బాబు, టిడిపి రాష్ట్ర మహిళా నాయకులు ఆరికట్ల సుమతి, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు నార్నె మాధవి లత, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, సంతనూతలపాడు, గుమ్మలంపాడు గ్రామాల టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, బొడ్డపాటి చంద్రశేఖర్, టిడిపి నాయకులు చిట్టెం శెట్టి శ్రీనివాసరావు, ఆళ్ల అవినాష్, నాదెండ్ల ఆంజనేయులు, పఠాన్ మునీర్, పాటిబండ్ల రాము, నల్లూరి గోపి తదితరులు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కలిసిన వారిలో ఉన్నారు.

## సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథం అద్దంకి రాక

అద్దంకి, మేజర్‌న్యూస్: సత్యసాయిబాబు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా పుట్టపర్తి నుంచి రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా సత్యసాయి 'ప్రేమ ప్రవాహిని' రథయాత్ర అద్దంకి పట్టణానికి సాయంత్రం వస్తుందని సత్యసాయిబాబా సేవా సమితి కన్వీనర్ చిన్ని శ్రీహరిరావు తెలిపారు. గరటయ్యకాలనీ 18వ లైన్ నుండి ప్రారఃభమయ్యే పర్యటన భవానీకూడని ఆర్టీసీ బస్టాండ్, పాతబస్టాండ్, గాంధీబొమ్మ కూడలి, తపాలా కార్యాలయం మీదుగా సాయిబాబా మందిరం వరకు సాగుతుందని, ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణం మరియు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొనాలని ఆయన వెల్లడించారు.

## సుబ్బారావు సేవలు మరువలేనివి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారి సుబ్బారావు సేవలు మరువలేనివని ఆయన ఉపాధ్యాయులుగా మండల విద్యాశాఖ అధికారిగా విశేష సేవలు అందించాలని పలువురు కొనియాడారు. ముండ్లమూరు మండల విద్యాశాఖ అధికారి 1 పదవీ విరమణ సన్మాన సభ ముండ్లమూరులోని మోడల్ స్కూల్‌లో ఆదివారం జరిగింది. సన్మాన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుబ్బారావు సేవలను కొనియాడి పూలమాల శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. బృందావనం పాఠశాల ప్రధానోపాధ్యా యులు జి.శ్రీనివాసరావు, సహొపాధ్యాయురాలు చిట్టెటి భాగ్యలక్ష్మి, అంబటి చిన వెంకటేశ్వర రెడ్డి, పులిపాడు ఎస్సీ పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.ఈశ్వరమ్మ, పాల్గొని ఘనంగా ఎంఈఓ జలపాటి సుబ్బారావు, శివ పార్వతి దంపతులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

సూర్య www.suryaa.com
సోమవారం 30 జూన్ 2025


## పామూరులో 'బెల్టు' బీభత్సం

**బాటిల్‌కు రూ.50 అదనపు బాదుడుతో చుక్కలు**

**చలనం లేనట్టు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ**

**రాత్రివేళల్లో మత్తులో గొడవలు, ఘర్షణలు**

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలంల పరిధిలో బెల్టుషాపుల జాడలు ప్రతిచోటా కనిపిస్తున్నాయి. లైసెన్స్ లేని మద్యం విక్రయాలు బయటపడ్డా ఎక్సైజ్ శాఖ మాత్రం దృష్టి సారించడంలేదు. ఒక్కో బాటిల్‌పై రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తూ మద్యం మాఫియా గ్రామాల్లో పట్టు సాధిస్తోంది. ఈ కారణంగా పల్లెలు గజగజలాడుతున్నాయి. రాత్రిపూట యువకులు మత్తులో గొడవలకు దిగుతున్నారు.

## ఇచ్చిన హామీని నెరవేర్చిన కార్యసాధకులు ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉండి శిథిలావస్థకు చేరిన శివాలయ అనుబంధ కోనేరును పునరుద్ధరణ చేస్తున్న యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు యర్రగొండపాలెం శివాలయం అభివృద్ధి కమిటీ కన్వీనర్ రెంటచింతల శ్రీరామచంద్రమూర్తి (పూజారి రామయ్య) బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అయ్యలరాజు యోగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం కోనేరు పునరుద్ధరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన బ్రాహ్మణ సంఘం నాయకులు, పూజారి రామయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర ఉన్న



శివాలయం అనుబంధ కోనేరు ఆలనా పాలన లేకుండా శిథిలావస్థకు చేరడంతో కొనేరును బాగు చేయాలని అనేక మంది అధికారులను, నాయకులను కలసి విన్నవించామన్నారు. కానీ ఎవరూ సరిగ్గా స్పందించలేదని ఎన్నికల ముందు గూడూరి ఎరిక్షన్ బాబు బ్రాహ్మణలకు, శివాలయం ఆలయ కమిటీ సభ్యులకు కోనేరు పునరుద్ధరణ, బ్రాహ్మణలు నిత్యకర్మలు జరుపుకొనుటకు స్థలం మంజూరు చేయిస్తానని మాట ఇచ్చిన ఆ ప్రకారం నేడు కోనేరు పునరుద్ధరణ శ్రీకారం చుట్టడం సంతోషదాయకమని అన్నారు. అయ్యలరాజు యోగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ నడిబొడ్డులో ఉన్న కోనేరు సుందరీకరణ చేస్తే అది ప్రజలకు మనో వికాస కేంద్రంగా పని చేస్తుందని తెలిపారు.

# ఏడాదిలో నెరవేర్చిన ప్రతి హామీని.. ప్రతి ఇంటికెళ్లి చెప్పండి




**మొదటి పేజీ తరువాయి** వ్యవహరించి గెలుపే ధ్యేయంగా అభ్యర్థులను ఎంపిక చేశాం. సోషల్ రీ-ఇంజనీరింగ్ చేశాం. 2014లో అభివృద్ధి, సంక్షేమ పనులు చేశాం. కానీ రాజకీయం మరిచిపోయాం. చేసింది చెప్పుకోలేకపోయాం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఎప్పటికప్పుడు చేసిన పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మనోభావాలకు అనుగుణంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### నాటి తప్పులు పునరావృతం కాకూడదు

2014లో రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుకుంటూ ఎవరికీ ఇబ్బంది లేకుండా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా చేసి చూపాం. కానీ చాపకింద నీరులా టీడీపీపై అబద్ధాలు చెప్పారు. లేనివి ఉన్నట్లు, ఉన్నవి లేనట్లు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించారు. కుట్రలు పన్నారు. 2019 ఎన్నికల సమయంలో చోటు చేసుకున్న వివేకానందరెడ్డి హత్యే ఉదాహరణ. సాక్షిలో గుండెపోటుతో చనిపోయారని ప్రసారం చేశారు. నేను కూడా నిజనేమో అనుకున్నాను. హత్య చేసిన వాళ్లు జాగ్రత్త పడ్డారు. కంట్రోల్ చేయాల్సిన మనం ఏమరపాటుకు గురయ్యాం. బెడ్రూం, బాత్రూంలో రక్తం కడిగి శవానికి కుట్లు వేయించి ఫ్రీజర్‌లో పెట్టారు. పోస్టుమార్టం చేయాలని వివేకా కూతురు సునీతారెడ్డి అడిగి తర్వాత పోస్టుమార్టం చేయగా గొడ్డలివేటని తేలింది. అప్పుడు మళ్లీ మాటమార్చి.. నా తండ్రిని చంపారు, మా బాబాయిని చంపారు, నన్ను అనాథను చేశారని మాట్లాడితే రాష్ట్రం నమ్మింది. అలాగే కోడికత్తి డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చాక కూడా ఎన్నికల ముందు గులకరాయి డ్రామా ఆడారు. ఇలా వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని లైటుగా తీసుకోకూడదు. మనం చేస్తున్న మంచిని ఏ స్థాయిలో వివరిస్తున్నామో.. వారి కుట్రలను కూడా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### అందరి గురించి తెలుసు... సర్వేలు చేయిస్తున్నా

ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరు, పాలన గురించి చాలా రకాలుగా సర్వేలు చేయిస్తున్నా. ఏదో ఒక్క సర్వే కాదు.. రకరకాల మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నా. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో రియల్ టైమ్‌లో తెలుసుకుంటున్నా. ఏ నాయకుడు ఏ విధంగా ప్రజలకు పనులు చేస్తున్నారో కూడా తెలుసుకుంటున్నా. మనం ఏం చేశామనే అంశంతో పాటు.. ప్రజలు, కార్యకర్తలతో ఎలా వ్యవహరిస్తారోననేది కూడా ముఖ్యం. కష్టపడి పని చేసే వారికి మంచి పదవులు దక్కుతాయి. ఏడాది ముందు ఎన్నికల కోసం పని చేస్తే ప్రజలు నమ్మరు. అందుకే మొదటి నుంచే పొరపాట్లు సరిదిద్దుకుని, పాలనలో లోటుపాట్లు ఉంటే సరి చేసుకుందాం. ప్రజలు, కార్యకర్తలకు నచ్చని విషయాలు ఉంటే సరి చేసుకుందాం. ప్రజలు మెచ్చాలి, కార్యకర్తలు ఆమోదించాలి. పార్టీ కోసం అంకితమై పనిచేసే వారిని గుర్తించేకుని పనియాల్సిన బాధ్యత మనపై ఉంది. వారసులైనా సరే.. పని చేస్తేనే వారికి పదవులు వస్తాయి. లేకుంటే వారికో నమస్కారం పెట్టేస్తాను. ఎర్రన్నాయుడు పార్టీ కోసం పని చేశారు.. రామ్మోహన్ నాయుడు కేంద్రమంత్రి అయ్యారు. బాలయోగి మరణించిన సమయంలో హరీష్ చిన్నవాడు. ఇప్పుడు ఆయనకు సీటు ఇచ్చి ఎంపి చేశాం. మాకు వారసత్వం ఉంది, పని చేయం అని చెప్తే కుదరదు. కష్టపడే వారికి చేయూతనిస్తా.. దాన్ని





మీరు నిలబెట్టుకోవాల అని స్పష్టం చేశారు.

### ఎమ్మెల్యేలతో భేటీలు నిర్వహిస్తా

ఎమ్మెల్యేలతో భేటీ అవుతాను. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలతో ముఖాముఖి అయ్యాను. ఎమ్మెల్యేలు చెప్పింది ఓపిగ్గా వింటా.. వారు చెప్పిన వాటిల్లో ఆచరించదగ్గవి ఉంటే అమలు చేస్తా. అలాగే ఎమ్మెల్యేల్లో ఏమైనా తప్పులుంటే వారికే చెబుతా. సరిచేసుకోవడానికి టైమ్ ఇస్తా. ఎలా సరిచేసుకోవాలోననే అంశంపై సలహాలు, సూచనలు చేస్తా. మారితే ఆనందిస్తా... లేదంటే మొహమాటం లేకుండా నిర్ణయం తీసుకుంటాను. ఇదేదో ఎమ్మెల్యేలకే కాదు.. నా సొంత నియోజకర్గంలో ఎవరు తప్పు చేసినా పక్కనపెడతా.. డబ్బులుంటే గెలుస్తామనే భావించడానికి లేదు. ప్రజలకు అందుబాటులో ఉండాలి.. కార్యకర్తల్లో మంచి పేరు తెచ్చుకోవాలి. ఎన్నికల్లో డబ్బులు పంచడం బాధాకరం. పింఛన్లు ఇచ్చి, ఊరూరా రోడ్లు వేసి, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసి కూడా డబ్బులు పంచాలనుకోవడం మంచిది కాదు. ప్రజలకు అందుబాటులో ఉంటారో వారికే ప్రజలు ఓట్లు వేస్తారు. గత ఎన్నికల్లో ప్రత్యర్థులు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసినా 11 సీట్లు మాత్రమే వచ్చాయి. అన్నింటికీ డబ్బులు పనిచేయవు. ఆదర్శవంతమైన, అభివృద్ధి రాజకీయాలు చేద్దాం అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు

వైకుఠంపాళి అభివృద్ధి వద్దు. సుస్థిర ప్రభుత్వం ఉండటం చాలాముఖ్యం. సింగపూర్‌లో 60 ఏళ్లుగా ఒకేపార్టీ అధికారంలో ఉంది. 2004, 2019లో టీడీపీ మళ్లీ గెలిచి ఉంటే రాష్ట్ర రూపురేఖలు మారేవి. గత పాలకుల వల్ల రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. దీన్ని తిరిగి రాబట్టాలంటే కొంత సమయం పడుతుంది. మన ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెడుతున్నారు. ఏడాదిలో రూ.9.34 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయి. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిట్టల్, జిందాల్, ఎల్జీ వంటి కంపెనీలు వచ్చాయి. సీమలో ఎయిరో స్పేస్, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. పీఎం సూర్యఘర్ రూఫ్‌టాప్ కింద 20 లక్షల కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నాం. ప్రజలకు ఇచ్చిన ప్రకారం విధ్వంసం నుంచి వికాసం వైపు మళ్లాం. ఏడాదిలో అన్నీ చేశామని చెప్పడం లేదు. అందుకే సుపరిపాలనలో తొలి అడుగు అని చెప్తున్నాం. ఎన్నికల సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని సహకరించారు. ప్రజలు ఇచ్చిన ఎంపీ స్థానాలు రాష్ట్ర పరపతికి ఉపయోపడుతున్నాయి. టీడీపీ ఎప్పుడూ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేయదు, చేయలేదు. విశ్వసనీయతకు మారుపేరుగా రాజకీయాలు చేశాం. 2014, 2024లో కూడా కేంద్రం నుంచి సహకారం అందిన సహకారాన్ని రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించుకుంటున్నాం. కేంద్ర సహకారం లేకుంటే వెంటిలేటర్‌పై నుంచి వచ్చే అవకాశం కూడా ఉండేది కాదు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసంతో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కివెళ్లింది.' అని చంద్రబాబు అన్నారు.

### సంక్షేమం, అభివృద్ధిలోనూ మనమే

దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఏడాదిలో రూ.34 వేల కోట్లు అందించాం. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చాం. తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకం వర్తింపజేశాం. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. కోకోకు రైతులకు కిలోకు రూ.50, మామిడికి కేజీకి రూ.4లు ఇస్తున్నాం. పొగాకును కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ కూడా ఇచ్చాం. ఎక్కడా పొరపాట్లు దొర్లకుండా పరీక్షలు నిర్వహిస్తున్నాం. 204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నాం. వచ్చే నెల కేంద్రం పీఎం కిసాన్ ఇస్తుంది... అదే రోజున రాష్ట్రం తరపున అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఇస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. అర్చకులకు రూ.15 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.15 వేలు, పాస్టర్లకు రూ.5వేలు, ఇమామ్ మౌజన్లకు రూ.5 వేలు, రూ.10 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం. పాలసీలు ఎంతమంచివైనా అమల్లో తూట్లు పొడిస్తే సమస్యలు వస్తాయి. ఎవరి పరిధిలో వారు పనిచేస్తేనే లక్ష్యాన్ని చేరుకోగలం. అమరావతికి కేంద్రం రూ.15 వేల కోట్లు సాయం చేసింది. పనులు వేగంగా సాగుతున్నాయి. ఏడాదిన్నరలో పోలవరం పూర్తవతుంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు కేటాయించింది. నష్టాల్లో ఉన్న ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకొచ్చాం. కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసుకంటున్నాం. వాట్సాప్ గవర్నన్స్ సేవలను ఆగస్టు నెలకు 703కు పెంచుతాం. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐటీని ప్రమోట్ చేశా... నేడు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేస్తున్నాం. టెక్నాలజీ వాడకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉంది. దేశంలోనే మొదటిసారి క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం." అని చంద్రబాబు అన్నారు.

### రాజకీయ ముసుగేసుకున్న క్రిమినల్స్‌తో నష్టం

రానురాను రాజకీయాలు పూర్తిగా మారిపోతున్నాయని, ఆర్థిక ఉగ్రవాదులు రాజకీయాల్లోకి వచ్చారు. ఉగ్రవాదం ప్రపంచానికి ఎంత ప్రమాదమో, ఆర్థిక ఉగ్రవాదం కూడా దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అంతే ప్రమాదకరం. రాజకీయ ముసుగు వేసుకుని నేరస్తులు తిరుగుతున్నారు. రౌడీలు రాజకీయ ముసుగువేకున్నప్పుడు అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదం ఏర్పడుతుంది. దీనికి 2019 ఎన్నికల సమయంలో చోటు చేసుకున్న వివేకానందరెడ్డి హత్యే ఉదాహరణ. కోడికత్తి డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు గులకరాయి డ్రామా ఆడారు. ఇప్పుడు మళ్లీ ప్రతిపక్షంలోకి వచ్చాక ఇంటిముందు గడ్డికాలిపోయింది, సెక్యూరిటీ లేదు అని గోల చేస్తున్నారు. సీసీ ఫుటేజ్ ఇవ్వండంటే ఇవ్వమని మాట్లాడతారు. రాజకీయ నాయకలను పరామర్శించడంలో తప్పులేదు.. కానీ గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లనా.. రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్‌పై చర్యలు తీసుకుంటే తప్పా.. కారు టైరు కిందపడి మనిషి చనిపోతే పట్టించుకోకుండా పక్కకు ఈడ్చిపడేశారు. ఇదేనా సామాజిక బాధ్యత.. సొంత పత్రిక, ఛానల్‌లో తిరిగి ఎదురు దాడి చేస్తున్నారు. ప్రజల భద్రతే నాకు, ఎన్డీయే ప్రభుత్వానికి ముఖ్యం. కులం, మతం పేరుతో రెచ్చగొడుతున్నారు. పాస్టర్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే పోలీసులు చంపారంటున్నారు. ఆధారాలు ఇవ్వమంటే ఇవ్వరు. తప్పుడు ప్రచారాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండండి. దేశంలో ఏ పార్టీ పేపరు, టీవీ పెట్టలేదు. ఏ పార్టీ ఇలా బరితెగించి ప్రవర్తించడంలేదు. పేపరు, టీవీనే కాపాడతాయనుకుంటే 11 సీట్లు వచ్చేవి కావు. ప్రజలను మభ్యపెట్టడనికి మాత్రమే పనికొస్తాయి అని అధినేత విమర్శించారు.

# సింగరకొండ రోటరీక్లబ్‌కు అవార్డుల పంట




అద్దంకి, మేజర్‌న్యూస్: హైదరాబాద్ కొంపల్లి హిందవ గౌరీక్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన అవార్డ్స్ నైట్ ప్రోగ్రాంలో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకికి అవార్డుల పంట పండింది. రోటరీ 3150జిల్లా లోనే ఎక్కు వ సేవా ప్రోగ్రామ్స్ చేసి నందుకు జిల్లా గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి రెండు గోల్డెన్ ఛాంపియన్ అవార్డ్స్, మూడు సిల్వర్ అవార్డ్స్ అందించారు. ఎక్కువ రక్త దానములు చేయించినందుకు చుండూరి మురళీ సుధాకరరావుకి స్పెషల్ అవార్డు, మరియు 10 సేవా సర్టిఫికెట్స్ తో సత్కరించారు. వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య) ని పిల్లర్ ఆఫ్ ది క్లబ్ అవార్డు తో ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరా వు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహ మ్మద్ రఫీ, అద్దంకి లేవి ప్రసాద్, సంది రెడ్డి శ్రీనివా సరావు, వీరవల్లి రుద్రయ్య, అలహరి హరి ప్రసాద్, పుట్టం రాజు శ్రీ రామచంద్ర




మూర్తి, పువ్వాడ రామకోటేశ్వరరావు, అంజాద్ బాషా, కాకర్ల వెంకటేశ్వర్లు, సంకా బాబు, చామర్తి గురుశేఖర్, తమ్మన శ్రీనివాసరావు, జాగర్ల మూడి శివకుమారి, కోట అంజమ్మ, కుంచాల శ్రీవిద్య, పాల్గొన్నారు.



## శ్రీ సొరకాయలంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతాయపాలెం తూర్పుపాలెంలో వేంచేసియున్న శ్రీ సొరకాయలంకమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలను ఆదివారం నిర్వహించారు. ఆషాఢమాసం కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పసుపు కుంకుమలు ,సారె సమర్పించారు. సొరకాయ లంకమ్మ తల్లికి హారతులు ఇచ్చి మొక్కలు చెల్లించుకు న్నారు. తీర్థప్రసాదాలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సూపర్ పాలనలో తొలి అడుగు సభలో బాపట్ల ఎమ్మెల్యే



సూర్య ప్రతినిధి బాపట్ల: మంగళగిరిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు సమావేశ సభకు బాపట్ల నుండి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మం గళగిరి తెదేపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు విస్తృత స్థాయి సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతూ శివ సాంబి రెడ్డి బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వా హ కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పురపాలక పరిధిలోని శాఖా గ్రంథాలయ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం చదవడం మాకిష్టం అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ చిత్రలేఖన పోటీల్లో మొదటి బహుమతి భార్గవి, రెండో బహుమతి సిరి వెన్నల, మూడో బహుమతి రంగ ప్రణీత్‌లకు యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ కుటుంబ సభ్యుడు పీరయ్య వారి సొంత నగదుతో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్.ప్రసన్నకుమారి, విశ్రాంత ఉపాధ్యాయులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి.రామిరెడ్డి, కార్యదర్శి ఎస్‌డి ఫరూఖ్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బర్తిపూడి తాగునీటి సౌకర్యానికి కృషి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా బర్తిపూడి గ్రామంలో త్రాగునీరు సౌకర్యం కల్పిస్తానని బాపట్ల కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు సంవత్సరం క్రిందట మాట ఇచ్చారు. బాపట్ల మండలం బర్తిపూడి గ్రామంలో ఇచ్చిన మాట మరచిపోకుండా గ్రామాభివృద్ధికి వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందిస్తూ సంవత్సర కాలంలో 7 సార్లు పర్యటించారు. 8వ సారి శనివారం పర్యటించారు గ్రామస్తులతో మమేకమై అధికారులతో కలిసి కాలువలను పరిశీలించారు. 1998 సంవత్సరం నాటినుండి బోరు నీళ్లతోనే దాహం తీర్చుకుంటున్న సంఘటన కలచివేసిందని వెలిచెర్ల చెరువు ద్వారా గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దాదాపు రూ.2 కోట్ల ప్రతిపాదనలతో 3 ఎకరాల భూ సేకరణ చేసి రెండు మంచినీటి చెరువులను ఏర్పాటు చేస్తానని పి టి ఛానల్ ద్వారా పైపులతో నీటి సరఫరా చేసి సమస్యను తీరుస్తానని చెప్పారు. అమృత్ దార్ 2.0 పథకం తో పూర్తి చేద్దామన్న జగన్ పుణ్యమా అని వెనక్కి పోయేటట్టు ఉందని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఉద్యోగి పావని, ఆర్డబ్ల్యూఎస్ ఉద్యోగులు, గ్రామ సర్పంచ్ అచ్చంట అమరేష్, మాజీ సర్పంచ్ కారుమూరి నాగరాజు, మండల టిడిపి అధ్యక్షులు శివ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు హనుమాన్జి రాజేష్, రమేష్, శ్రీనివాసరావు, నాగరాజు, గాంధీ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేంకటేశ్వరస్వామి మండల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయ మడుగుల పంచాయతీ పరిధిలోని బాలుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్ఠ జరిగిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం నలభైఒకటవరోజు సందర్భంగా మండల పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి స్వామివారికి సుప్రభాతసేవ నిర్వహించి తదుపరి లక్షతులసి ఆకులతో తోమాలసేవ నిర్వహించారు. అనంతరం స్వామివారికి పంచామృత అభిషేకం అదేవిధంగా పూజలు హోమపూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి వేదపండితులు పూజలు నిర్వహించి మేళతాళాలతో వైభవంగా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలుపల్లె, పరిసర గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారికి మహానైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం నిర్వాహకులు, పంచాయతీ సర్పంచ్ బొట్లా చిరంజీవి, బొట్లా తిరుమలయ్య కుటుంబ సభ్యుల అధ్వర్యంలో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం పరిసరాలు భక్తులతో కోలాహలంగా సందడి నెలకొన్నది.

## మహాలక్ష్మమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని గరువుపాలెంలో కొలువై ఉన్న శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమం ఆదివారం భక్తులు, గ్రామ ప్రజలు, అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ ప్రసాద్ కి గ్రామ ప్రజలు తప్పెట్ల మేళాలతో మరియు పూలదండలు దుశ్యాల వాళ్ళతో సత్కరించి ఘనంగా ఆహ్వానించారు. సందర్భంగా శివప్రసాద్ అమ్మవారికి చీర, పసుపు, కుంకుమలు, సమర్పించారు, శివప్రసాద్ రాకతో గ్రామంలో యువత ఆనందం ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. కార్యక్ర మంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రాము కొలసాని, సీరియర్ టిడిపి నాయకులు నల్లపాటి ఎల్లయ్య, కూటమి నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారికి శంకుస్థాపన



నిజాంపట్నం, మేజర్ న్యూస్: తీర ప్రాంత గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంలోని సాధ్యపడు తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ తెలిపారు. ఆదివారం మండలంలోని గరువు పాలెం పంచాయతీ పిల్లలవారి పాలెంలో రూ 4 లక్షల వ్యయంతో సీసీ రోడ్డుకు ఆయన భూపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి గ్రామాలలో రహదారులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మీ అందరి ఐక్యమత్యంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రాము కొలసాని, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు, సర్పంచ్ అరవ శంకరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకుడు నల్లపాటి ఎల్లయ్య, సురేంద్ర, అరవ వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## వల్లభనేనిని పరామర్శించిన బూచేపల్లి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో చిన్నగుడిపాడు సర్పంచ్ వల్లభనేని పవన్ చౌదరిని, వాళ్ళ బంధువులను అక్రమంగా అరెస్టు చేసిన సందర్భంగా వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చిన ప్రకాశం జిల్లా వైయస్.ఆర్.కాంగ్రెస్ అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు డా.బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, గుమ్మ యల్లేష్, అల్లు రాంభూపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ దూదేకుల రసూల్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



## నేడు యధావిధిగా పిజిఆర్ఎస్



సూర్యా ప్రతినిధి బాపట్ల: ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు కలెక్టరేట్ లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న మీకోసం గ్రీవెన్స్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు కలెక్టరేట్ లో ఆర్డిఓ తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతుందని ప్రజలు అర్జీలు ఇవ్వవచ్చని తెలిపారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి ఇన్ వెబ్ సైట్ లో వారి యొక్క అర్జీ నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు జరుగుతుందని అర్జీ యొక్క స్థితి సమాచారం కొరకు1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని తెలియజేశారు.



# ఘనంగా నరసారెడ్డి జన్మదిన వేడుకలు



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బామ్మర్ది టిడిపి సీనియర్ నాయకుడు యర్రంరెడ్డి నరసారెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం సాయంత్రం శేష మహల్ ప్రాంగణంలో టిడిపి నేతలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఈ వేడుకలు నిర్వహించారు. యర్రంరెడ్డి నరసారెడ్డి పార్టీకి నిబద్ధతతో, నిస్వార్థంగా సేవలందిస్తున్నారని పార్టీ శ్రేణుల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని నాయకులు తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా నాయకులు నరసారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల కార్యక్రమంలో టిడిపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్ బాషా, డోలా శేషాద్రి, షేక్ హాజీ గౌస్, పాలపర్తి వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, షేక్ కాజా రంతుల్లా, బత్తుల సత్యం, పత్తు మస్తాన్, ఆర్ ఆర్ రఫీ, ఫిష్ రంతుల్లా, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా గొప్పది




చీరాల రూరల్, మేజర్‌న్యూస్: విద్యారంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి అన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చీరాల పట్టణ శాఖ 20వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం మాజీ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఉపాధ్యాయులు సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాపట్ల జిల్లా డీఈవో ఎస్ పురుషోత్తం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం చేయడానికి ఎన్రోల్మెంట్ పెరుగుదలకు ఇతోధి కంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల మనుగడ ఉపాధ్యాయుల కృషి పైనే ఆధారపడి ఉందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలకు ఊతమిచ్చేలా ఉపాధ్యాయులు కృషి జరిపి ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలని కోరారు. అనంతరం ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్‌లో 35 సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసుకుని పదవీ విరమణ చేస్తున్న నాగళ్ళ రమణారావు దంపతులను అతిధులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కోటేశ్వరరావు, ఉపాధ్యాయ వాణి, ప్రతినిధి గాజుల నాగేశ్వరరావు, ఎస్టీయూ జిల్లా బాధ్యులు గుడివాడ అమర్నాథ్, బడుగు శ్రీనివాస్, కే.ఎర్రయ్య, వి.ప్రభాకరరావు, ఎం.ఏసురత్నం, టి.వెంకటేశ్వర్లు, శ్రీదేవి, పార్వతి, అపర్ణ, రమేష్, సుబ్బారెడ్డి, రాజ్ కుమార్, సిహెచ్ వెంకటేశ్వర్లు, రాంబాబు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేషస్పందన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల చెంచుగూడెంలోశంకర కంటి ఆసుపత్రి పెదకాకాని మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో చెంచు గిరిజనుల కోసం ఆదివారం ప్రత్యేక ఉచిత కంటి వైద్యశిబిరంను చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్. యాగ్నిక్ మెడికల్ ఆఫీసర్, చింతల ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంకు చింతల, పరిసర గ్రామాల వారు విశేషంగా వినియోగించు కోవడం జరిగింది. మొత్తంగా 110 మంది హాజరైనారు. ఆపరేషన్‌కు 32 మంది ఎంపిక చేయడం జరిగింది. వారిని జులై 2వ తేది బుధవారం రోజున ఆపరేషన్‌కు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంకు శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ రమ్య మాట్లాడుతూ కళ్ళ విషయంలో అందరం ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. శంకర్ కంటి నేత్ర వారి సహకారంతో మరెన్నో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర ఐ.హాస్పిటల్ సిబ్బంది, చెంచు గిరిజన ప్రజలు, పక్క గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# భారత ప్రతిభా రత్నా పురస్కారం అందుకున్న డాక్టర్ మద్దాళి




చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ఎస్పీ బాలు కళా సేవా నేషనల్ ఆర్ట్స్ అకాడమీ మరియు శ్రీ అభయ సేవ ఫౌండేషన్ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ “మద్దాళి మాధవరావు” సామాజిక సేవా రంగంలో తన కంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొంది భారత ప్రతి భారత్న పురస్కారం అందు కున్నారు.... ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ హాజరైనారు ఈ సందర్భంగా స్టెప్పు సీఈవో మాట్లాడుతూ సమాజ సేవ కళా రంగం సమాజానికి ఎంతో గుర్తింపు తెస్తాయని అన్నారు. ఎన్ వి ఆర్ కల్చర్ అకాడమీ శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయం సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తాను ముఖ్యఅతిథిగా రావడం సంతోషంగా ఉందని అన్నారు కళాకారులను గుర్తించడం వారిది ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వం కూడా ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు సమాజ సేవా రంగంలో డాక్టర్ మద్దాలి మాధవరావు చేస్తున్న సేవలు సహాయం వేదికపై ఇప్పుడే చూశానని అన్నారు అటువంటి వారిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు సమాజసేవ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎంవిఆర్ కల్చర్ అకాడమీ సెక్రెటరీ బుచ్చి ఈశ్వరరావు మాట్లాడుతూ. . సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సాంస్కృతిక కళా రంగాల్లో డాక్టర్ మద్దాళి మాధవరావు ఎంతగానో సేవలు అందించాలన్నారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం మరియు ఘంటసాల విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు భారత ప్రతిభా రత్న పురస్కారంతో సత్కరించారు. శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి పూల వర్షం కురిపించారు. సన్మాన గ్రహీత డాక్టర్ మద్దాళి మాధవరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం తన వంతు సహాయంగా 5 ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా నోట్ పుస్తకాలు అందజేయడం జరిగిందని, ఈ సందర్భంగా ఇక్కడ భరతనాట్యం ప్రదర్శించిన చిన్నారులను అభినందిస్తూ ఉచితంగా నోటి పుస్తకాలను పంపిణీ చేయడం పట్ల డాక్టర్. మద్దాళి సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొలకల్లూరి రవిబాబు.. కళాకారులు రవికుమార్. మరియు సరికొండ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి,మేజర్‌న్యూస్: చీమకుర్తి నార్త్ సబ్ స్టేషన్ మరమత్తులు దృష్ట్యా చీమకుర్తి పట్టణములో 30వ తేది సోమవారం గరికమిట్ట, బిలాల్ నగర్, గంగవరం రోడ్, ఎన్టీఆర్ నగర్, కుమ్మరి పాలెం, జవహర్ హాస్పిటల్ ఏరియా చెందియున్న గృహ మరియు గృహేతర వినియోగదారులకు అలాగే చీమకుర్తి మరియు కంభంపాడు చెందియున్న పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో ఉదయము 8.00 నుండి మధ్యాహ్నం. 2.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది కావున విద్యుత్ వినియోగదారులు సహకరించ గలరని విద్యుత్ శాఖ చీమకుర్తి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## లేబర్ కోడ్ రద్దు చేయాలి



ముండ్లమూరు, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని దరిశి సిఐటియు నాయకులు బోడపాటి హనుమంతరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కత్తి తిరపతమ్మ అధ్యక్షతన సీఐటీయూ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. జిల్లా కార్యదర్శి పి.కల్పన పాల్గొన్నారు. కార్మికులు హక్కులసాధన కోసం జులై 9వ తేదీ దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో స్కీమ్ వర్కర్స్ కార్మికులు పాల్గొని జయ ప్రదం చెయ్యాలని కోరారు. మండల కార్యదర్శి బోడపాటి హనుమంతరావు మాట్లాడుతూ బిజెపి అమలు చేయబోతున్న 4లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు, మిడ్ డే మీల్స్ కార్మికులు, స్వచ్ఛ భారత కార్మికులు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇఓ ప్రత్యేక ఏర్పాట్లు చేసి వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, పలువురు నాయకులు, స్థానికులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## టైలర్స్ కాలనీలో పోలీసుల కార్డెన్ సెర్చ్



పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆదివారం దర్శి డిఎస్పి ఆధ్వర్యంలో పట్టణంలోని టైలర్స్ కాలనీలో సీఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి.వేమనలు తమ సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఆయా ప్రాంతాలను పోలీసులు అణువణువు క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని 37 మోటార్ బైకులు, రెండు ఆటోలు, ఒక కారును సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.అనుమానితులు ఎవరైనా సంచరిస్తుంటే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సీఐ టీ వెంకటేశ్వర్లు, ఎస్సైలు వి వేమన బ్రహ్మనాయుడులు కోరారు. సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శ్రీతులసి జనరల్ స్టోర్స్, ఓంకార్ మినరల్స్ గ్రానైట్స్ అధినేత పొత్తూరి శివ రావు పుట్టినరోజు సందర్భంగా స్థానిక అమ్మ ఆశ్రమంలో అన్న దానం జరిపించి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# భట్టిప్రోలులో శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి భారతదేశ ప్రచార యాత్రలో భాగంగా శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథ యాత్ర ఆదివారం భట్టిప్రోలు గ్రామంలో జరిగిన ది. భట్టిప్రోలు గ్రామ పరిసర గ్రామాల ప్రజలందరూ కూడా ఈ యొక్క రథయా త్రలో పాల్గొన్నారు. భక్తులు దివ్య హారతులతో,మంగళ వాయిద్యాలతో, చిన్నారుల కోలాట ప్రదర్శనతో శ్రీ బాబా వారి ప్రచార రథం భట్టిప్రోలు పురవీధులలో గ్రామోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భట్టిప్రోలు శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ శ్రీ మానేపల్లి సుబ్బారావు,భజన మండలి సభ్యులు తూనుగుంట శ్రీధర్, తమ్మన రమేష్ బాబు, నంబూ రు నాగభూషణం, తూనుగుంట్ల నాగమణి,తమ్మన మాధవి,మద్దుల చంద్ర కిషోర్,మద్దుల నలిని, మాటూరు వెంకటలక్ష్మి కుమారి,ఆలపాటి ఉషారాణి, తూనుగుంట్ల హారిక, బూరెల ధనలక్ష్మి,బూర్లే అరుణకుమారి, మానేపల్లి శశికళ,మానెపల్లి సాయి గణేష్ కుమార్ పలువురు భక్తులు పాల్గొన్నారు. తూ నుగుంట్ల సాయిబాబా రథం ముందు గుమ్మడికాయ దిగదుడిసి,టెంకాయలు, పూలు సమర్పించారు.

## బలిజ కాపు కులాలను బీసీల్లో చేర్చాలని పాదయాత్ర




తాళ్లూరు, మేజర్‌న్యూస్: బలిజ కాపు ఒంటరి ఉప కులాలనుబీసీలలో చేర్చాలని సాన ప్రసాద్ చిత్తూరు నుండి అమరావతి వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో భాగంగా మండలంలోని తూర్పు గంగవరం రావడం జరిగింది వారికి గుంటి గంగమ్మ దేవస్థానం చైర్మన్ కే.గురుబ్రహ్మం, గంగమ్మ సన్నిధిలో విశేష పూజలు జరిపించారు. అనంతరం శాలువా కప్పి అమ్మవారి చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా సానా ప్రసాద్ మాట్లాడుతూ బలిజ కాపులను బీసీలుగా గుర్తించాలని ఆ గంగమ్మ తల్లిని ప్రార్థించడం జరిగినదని అన్నారు. చిత్తూరు నుండి మొదలైన నా పాదయాత్ర అమరావతి వరకు జరుగుతుందని కాపు కుల సంఘాలు కాపు పెద్దల సలహాలు, సూచనలను తీసుకుంటూ ఏ పార్టీలకి ఎటువంటి జెండాకు సంబంధం లేకుండా కాపు, బలజ, ఒంటరి కులాలను బీసీల్లో చేర్చే వరకు పోరాటం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తూము రవి కుమార్, లక్ష్మీనారాయణ, తోట కృష్ణ, తోట ఆంజనేయులు, కనిగంటి వెంకటేశ్వర్లు, కనిశెట్టి రామ లక్ష్మయ్య, శివరాంపురం మారిశెట్టి సుబ్బారావు, గంగవరం, శివరాంపురం కాపు నాయకులు పాల్గొన్నారు.

## కళారత్న అవార్డును అందుకున్న ఇస్తర్ల శ్రీనివాసరావు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కామేపల్లివారిపాలెం గ్రామానికి చెందిన ఇస్తర్ల శ్రీనివాసరావు జిల్లాస్థాయి కళా రత్న అవార్డును అందుకున్నారు. ఒంగోలులో ఆదివారం ఎం.వి.ఆర్. కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, ఎంవిఆర్ కల్చరల్ అకాడమీ సెక్రెటరీ బుచ్చేశ్వరావుల నుండి శ్రీనివాసరావు ఈ కళా రత్న అవార్డును అందుకున్నారు. నాటరంగంలో అనేక పాత్రల్లో శ్రీనివాసరావు రాణించినందుకు ఈ కళా రత్న అవార్డును ఎంవిఆర్ కల్చరల్ అకాడమీ అందించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి అభయాంజనేయ సేవా సంఘం వ్యవస్థాపకులు మద్దాలి మాధవరావు, రిటైర్డ్ హెచ్ఎం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న శ్రీనివాసరావును పలువురు అభినందించారు.

## పారా స్పోర్ట్స్ చైతన్యయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పించిన గొప్ప అవకాశం పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర అని పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని, దివ్యాంగులు ఇటువంటి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య కోరారు. పారా క్రీడాకారులకు విద్యా అర్హతను బట్టి ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా 3శాతం ప్రభుత్వ ఉద్యోగాలు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 డీఎస్సీ, ఎక్సైజ్, ఫారెస్ట్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ లోకల్ బాడీస్ అర్హత ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కలిస్తున్నారని స్పోర్ట్స్ పాలసీలో పారా క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ పథక విజేతలకు భారీ నగదు ప్రోత్స హకాలు అందిస్తున్నారని తెలిపారు. విశాఖపట్నంలో 22 ఎకరాల్లో 200 కోట్లతో పారా క్రీడాకారుల కోసం అత్యధిక స్టేడియం నిర్మిస్తున్నట్లు సాధారణ క్రీడాకారులతో సమాన గౌరవం, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క దివ్యంగుడు ఇటువంటి గొప్ప అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ నారాపు శెట్టి పిచ్చయ్య కోరారు. ఈ కార్యక్రమంలో పార స్పోర్ట్స్ సెక్రటరీ రామస్వామి, శ్రీనివాస్ గౌడ్, మాల్యాద్రి నాయుడు, శ్రీనాథ్, పలువురు తదితరులు దివ్యాంగులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప ట్రస్ట్ అన్నదానం ప్రారంభం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంత నూతలపాడు లో ఆదివారం సేవా సంకల్పు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరిగి 53వ వారం పేద వర్గాలకు అన్నదాన వేడుకలను నిర్వహించారు. సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ సమీపంలో గల వెల్లంపల్లి సత్యనారా యణ గూడెం నందు గల సేవా సంకల్పు చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఈ అన్నదాన వేడుకలను నిర్వహించారు. గతంలో సేవా సం కల్పు ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో 52 వారాలు పేద వర్గాలకు ఈ అన్నదాన వేడు కలను నిర్వహించి కార్యక్రమాన్ని ముగించారు. నేడు మరల ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో 53వ వారం ఈ అన్నదాన వేడుకలను ఆదివారం నిర్వహి ంచారు. ఇకనుండి ప్రతి ఆదివారం సేవా సంకల్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఫౌండర్ పాతూరి సంపత్, చైర్మన్ శనగల వెంకటరమణ పర్యవేక్షణలో దేశ విదేశాల నుండి దాతల సహకారంతో పేద వర్గాలకు ఈ అన్నదాన వేడుకలను నిర్వహించేందుకు నిర్ణయించారు. సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి, 53వ వారం తిరిగి అన్నదాన వేడుకలను ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సెక్రెటరీ చివుకుల రాంగోపాల్, జాయింట్ సెక్రెటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు రాంకూరి జార్జ సంతనూతలపాడు గ్రామ నాయకులు బొడ్డు శంకర్ బాబు, ఎన్.మాధవి లత, మట్టా పోలిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు, కూటమి ప్రభుత్వంలో సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యని టిడిపి సీనియర్ నాయకులు, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ తెలియజే శారు. ఈ సందర్భంగా మండలంలోని ఆముదా లపల్లి పంచా యతీ చింతరేవు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త నాయుడు సోములు ఇటీవల అకాల మరణం చెందగా అది తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్ర సాద్ మరియు వారి సోదరుడు శివప్రసాద్ ఆదేశాల మేరకు ఆదివారం చింతరేవు గ్రామంలోని మృతుని కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడవద్దు పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన బొమ్మిడి రామకృష్ణ అంతేకాక కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు ఖాదర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, శివాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలి



కర్లపాలెం, మేజర్ న్యూస్.ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకశిరీ నరసింహా రావు అన్నారు.బాపట్ల జిల్లా కలెక్టర్ నుండి విశిష్ట సేవా పురస్కార్ అవార్డు అందుకున్న ఇనకొల్లు పోలీ సు రావు కి కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ యూనిట్ అభినందన సభ నిర్వహించారు.సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని పోలీసురావును సన్మానించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టుకు, బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డును కర్లపాలెం రెడ్ క్రాస్ యూనిట్ సభ్యుల సమిష్ట కృషి వలన సాధ్యపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మం డల రెడ్ క్రాస్ ప్రతినిధులు పేరలి ధనంజ యరావ్, మల్లికార్జున్ రెడ్డి, సురేంద్రబాబు, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధితునికి 'అఖండ' సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామం మామిడాలవారిపాలెం లో ప్రమాదవ శాత్తు అగ్నిప్రమాదం సంభవించి మామిడాల ఏడుకొండలు గృహం కాలిపోయింది. బాపట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ 10 వేలు ఆర్థికసాయం అందించారు.ఈ కార్యక్ర మంలో చేజర్ల సతీష్,ఉమ్మారెడ్డి రామారావు,జి.ఆంజ నేయులు, మామిడాల హనుమంతరావు, నాగేశ్వరరావు,కామేశ్వ రరావు, పల్లప్రోలు ఆంజనేయులు, మాడసాని బాలాజీ, అఖండ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్యశిబిరం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కంటి సమస్యలు పట్ల అప్రమత్తంగా ఉండి సమస్యలు వచ్చినప్పుడు వెంటనే వైద్యుని సంప్రదించాలని హైదరాబాద్ కేర్ విజన్ హాస్పె టల్స్ వైద్యురాలు కొమ్మినేని ఉషాబాను అన్నారు.కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో గూడూరు వెంకటరామ య్య,కొమ్మినేని రవీంద్రనాథ్ జ్ఞాపకార్థం గూడూరు ఉమామహేశ్వరరావు సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో నేత్ర వైద్య నిపుణులు కొండవీటి వెంకటేష్,ఉషాబానులు పాల్గొని 200 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నీటి సం ఘం ప్రెసిడెంట్ గొట్టిముక్కల రఘు,కొమ్మినేని ఉమామహే శ్వరరావు, తిమ్మరాజు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే బూచేపల్లి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి గ్రామంలో వైసిపి నాయకుడు చిట్యాల వెంకటేశ్వరెడ్డి కుమా ర్తె పుష్పాలంకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, గుమ్మ యల్లేష్, మాజీ సర్పంచ్ యక్కంటి లింగారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# మానవత సేవలను అభినందించిన తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లావ్యాప్తంగా నిస్వార్ధంగా చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు తాండ్ర సాంబశివరావు. బాపట్ల పట్టణం చీలు రోడ్డు లో గల ఎకో హౌస్ కాంప్లెక్స్ లో మానవతా స్వచ్ఛంద సంస్థ వారిచే యోగా నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించిన యోగ గురువులకు ఏర్పాటు చేసిన సన్మాన సభా కార్యక్రమంలో అమెరికా లోని క్యాలిఫోర్నియా ప్రాంతానికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ జంద్యాల రవి, బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా అమెరికా కు చెందిన ప్రముఖ గుండె సంబంధ వైద్య నిపుణులు డాక్టర్ జంద్యాల రవి గుండె జబ్బులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. తాండ్ర మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సంస్థ ఏర్పడిన అనతి కాలంలోనే బాపట్ల లోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా నిస్వార్ధంగా చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు. వయస్సులో పెద్దవారు, ప్రముఖులు విశ్రాంత ఉద్యోగులు అందరూ కలిసి సేవాదృక్పథంతో డాక్టర్ శరత్ బోస్ సారధ్యంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పేరుతో అందిస్తున్న సేవలు అమోఘం అని తెలియ జేశారు. డాక్టర్ శరత్ బోస్ జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం లతో కలిసి యోగా గురువులు రవి కుమార్, ధూళిపాళ్ల శైలజ లను దుస్సాలువాలతోను పుష్ప గుచ్చాలతోను సన్మానించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున శుభా కాంక్షలు తెలియ జేశారు. యోగాంధ్ర ర్యాలీలోనూ ముఖ్యంగా బాపట్ల ప్రాంతములో నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న ప్రముఖ యోగా గురువులు ధూళిపాళ్ల శైలజ కు మాజీ సైనికులు ప్రత్యేకంగా సన్మానించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారు అటు మాజీ సైనికులకు ఇటు ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలకు గాను రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ను, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం ను ఘనంగా సన్మానించారు. డాక్టర్ బి శరత్ బోస్ అధ్యక్షత వహించగా మానవతా స్వచ్ఛంద సంస్థ గౌరవాధ్యక్షులు వంకాయలపాటి హరిబాబు, అధ్యక్షులు హరి ప్రసాద్, కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ సూరిబాబు, కోశాధికారి కేశవులు, శాంతారాం, సత్యనారాయణ, విజయ్ కుమార్, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్ వి కృష్ణా రావు, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, రాంప్రసాద్ రెడ్డి, వెంకట కృష్ణా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రిలోశంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా చెంచు గిరిజనులు చుట్టుపక్కల ప్రజల కోసం ఆదివారం ప్రతేక కంటి పరీక్షల శిబిరంను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొర్రప్రోలు నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు కొర్రప్రోలు మరియు పరిసర గ్రామాల వారు విశేషంగా వినియోగించు కోవడం జరిగింది. మొత్తంగా 85 మంది హాజరైనారు. ఆపరేషన్‌కు 32 మంది ఎంపిక చేయడం జరిగింది. వారిని ఆదివారం రోజున ఆపరేషన్ కు తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంకు శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, కొర్రప్రోలు పీహెచ్సీ, మెడికల్ ఆఫీసర్, డాక్టర్ శ్రీనివాస్ సిబ్బంది, ప్రజలు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా నరసారెడ్డి జన్మదిన వేడుకలు

పామూరు, మేజర్ న్యూస్: కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బామ్మర్ది, టిడిపి సీనియర్ నేత యర్రంరెడ్డి నరసారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలో నిర్వహించారు. ఈ వేడుకలను పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు, టిడిపి యువ నాయకులు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల నరసారెడ్డి చూపుతున్న నిబద్ధత, నిస్వార్ధ సేవలు ప్రతి కార్యకర్తకు ఆదర్శమని ఆకుపాటి వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప్పలపాటి హరిబాబు, నీరుకట్టు నాయబ్ రసూల్, సాంబయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు 12 నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని ఉద్యోగులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు చొరవ తీసుకొని పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని భవిష్యత్తులో వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు ఉద్యమాలను ఉధృతం చేస్తున్నట్లు ఏపీ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ బాబు,సీపీఐ జిల్లా కార్యదర్శి సింగర్ కొండా, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్యామ్యూ ల్ రాష్ట్ర నాయకులు సునీల్, నాగేశ్వరరెడ్డి లు తెలిపారు. ఆదివారం పట్టణంలో ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల బాపట్ల జిల్లా నిర్మాణ మహాసభ సీమోన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరంలో కష్టపడి పనిచేసిన వేతనాలు విడుదల చేయకపోవడంతో ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు చాలా ఇబ్బందులకు గురవుతు న్నారు అన్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేని పరిస్థితి ఉందని అన్నారు. రాష్ట్రంలో పిఎఫ్ ఈఎస్ఐ లేకుండా వేతనాలు తీసుకుంటున్న ఉద్యోగులు వీరేనన్నారు. భవిష్యత్తులో వీరి సమస్యల పరిష్కారం ఆందోళన బాట పడుతున్నా మని తక్షణమే 1200 వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఎపి ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ బాబు తెలిపారు. జిల్లా సలహాదారులుగా శ్యామ్యూల్, శ్రీనివాస రెడ్డి, గౌరవ దృక్షులుగా రహేల్ రావ్, అధ్యక్షులు గా సిమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా సుధారాణి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఏడుకొండలు కోశాధికారిగా భారతి ఆఫీస్ బేరర్స్‌గా సంధ్యారాణి, వెంకట రెడ్డి, నాగేశ్వ రామ్మ, విజయ్ కుమార్, శిరీష, సౌజన్య 15మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.



## గుంటి గంగలో భక్తుల సందడి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన గుంటి గంగాభవాని అమ్మవారి దేవస్థానంలో భక్తులతో సందడి నెలకొంది ఆలయ అమ్మవారి పూజారి బాలరాజు యాదవ్, పి.విజయలక్ష్మి అమ్మవారిని పసుపు కుంకుమ అర్చనలతో పూలదండలతో నిమ్మకాయల దండలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు కామేశ్వర శర్మ ప్రకాష్ రావు పంతులు భక్తులకు గోత్రనామాలుతో ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి పొంగల్ పెట్టి నైవేద్యం సమర్పించి ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ కే.గురుబ్రహ్మం, రికార్డ్ అసిస్టెంట్ ప్రసాద్ అన్ని ఏర్పాట్లు చేశారు.

## వేర్వేరు ఘటనల్లో 22 మంది అరెస్టు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బుక్కాపురం శివారులో ఆదివారం సాయంత్రం అక్రమంగా నిర్వహిస్తున్న కోడి పందేళ్లపై పోలీసులు దాడిచేశారు. ఈ దాడిలో 14 మందిని అరెస్ట్ చేసి, వారి నుంచి 8 నాటుకోళ్లు, రూ.20,150 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై టి. కిషోర్ బాబు ఆధ్వర్యంలో గుట్టుచప్పుడు కాకుండా సమాచారాన్ని సేకరించిన పోలీసులు దాడి చేసి అరెస్టులు చేశారు. మరొక దాడిలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది జూదరులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.10,680 నగదును స్వాధీనం చేసుకున్నారు.




## 250 మందికి ఉచిత వైద్యపరీక్షలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి కాంప్లెక్స్ లో యజ్ఞ హాస్పిటల్స్ వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బాపట్ల యజ్ఞ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ ,డాక్టర్ బి.మాధవి ,డాక్టర్ టీ.పవన్ కుమార్ పాల్గొని 250 మందికి బిపి,షుగర్, యూరిక్ యాసిడ్, లుపిడ్ ప్రొఫైల్,హెచ్ బి ఏ 1 సి ,ఈ సి జి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్,వెంకటే శ్వర రావు, మాధవి ,సి ఈ ఓ బెల్లంకొండ వెంకటేశ్వరరావు,శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, మద్దిబోయిన బుల్లియ్య, యజ్ఞ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల వాసి సజ్జా నందు భవాని భీమవరంలోని శ్రీ విష్ణు ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆఖరి సంవత్సరం అభ్యసిస్తూ అన్ని పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ముందుకెళ్తున్న తరుణంలో ఆమె తండ్రి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఫీజు కాటలేని పరిస్థితుల్లో ఉన్నాడని మానవత స్వచ్ఛంద సంస్థకు తెలిసి సభ్యులందరూ ఏకాభిప్రాయానికి వచ్చిన తరుణంలో సభ్యురాలు పూర్వపు వ్యవసాయ కళాశాల విద్యార్థిని ముత్తవరపు హిమ బిందూ (ఆస్ట్రేలియా) ముందుకు వచ్చి రూ.50,000 చెక్‌ను పంపించగా మానవత స్వచ్ఛంద సంస్థ సర్వ సభ్య సమావేశంలో భవాని తండ్రికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం చేతుల మీదగా చెక్కు రూపాన ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ బి శరత్ బోస్, గౌరవ అధ్యక్షులు వంకాయలపాటి హరి బాబు, అధ్యక్షులు పంగులూరి హరిప్రసాద్, కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు అల్లాడి రవికుమార్, సంయుక్త కార్యదర్శి సూరి బాబు, కోశాధికారి సిహెచ్ కేశవులు, సంస్థ మిత్రులు శాంతారామ్, సిహెచ్ సత్యనారా యణ, డాక్టర్ కే విజయ్ కుమార్, ఎం ప్రసన్నా ంజనేయులు, ఎల్ వెంకట్రావు, టి రామాంజ నేయులు, రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై దాడి,12 మంది అరెస్టు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని గొరిగపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని వరికూటివారి పాలెం పొలాలలో పేకాట సవరం పై దాడి జరిపినట్లు భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై తమ సిబ్బందితో వరికోటి వారిపాలెంలో జరుగుతున్న పేకాట స్థావరంపై దాడి చేసి 12 మంది వ్య క్తులను అదుపులోనికి తీసుకొని రూ 20,300 ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. 12 మంది వ్యక్తు లు అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# నేటి మండల సమావేశం సమస్యలపై దృష్టిపెట్టేనా?




## గత సమావేశం అజెండాపై చర్యలు ప్రశ్నార్ధకం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరగనున్నది. ఈ సమావేశానికైనా మండలంలోని అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మొత్తం పాల్గొని మండల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు ప్రజాసమస్యలను ప్రస్తావించి పరిష్కారమార్గం చూపుతారా లేక ఎప్పటిలాగే నామమాత్రంగా మొక్కుబడిగా సమావేశానికి వస్తారా అని పలువురు చర్చించుకుంటున్నారు. మండలంలో 13మంది ఎంపిటిసిలు 23మంది సర్పంచులు ఉండగా కేవలం ఎంపిటిసిలు సమావేశానికి సరిపడా హాజరవడం సర్పంచులు అతికొద్ది మంది రావడం ముఖ్యశాఖలకు సంభందించిన అధికారులు డుమ్మాకొట్టడం జరుగుతున్నది. అంతేకాకుండా సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు అధికారులు తాత్కాలిక సమాధానం చెప్పడం పరిపాటి. ఈసమావేశంలో మండలంలో ప్రజాసమస్యల పరిష్కారం అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు చేపడుతున్న అభివృద్ధి పనులపై చర్చజరిగి తగిన నిర్ణయాలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నారని అందుకనుగుణంగా మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు మండల సమావేశంలో మండల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పలువురు ఆశిస్తున్నారు.

# హైస్కూళ్లలో సబ్జెక్టు టీచర్లను నియమించాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: సబ్జెక్టు టీచర్లు లేక కనిగిరి డివిజన్‌లో అనేక హైస్కూల్స్ తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని, ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ స్కూల్స్‌గా మారిపోయాయని వెంటనే అధికారులు స్పందించి మారుమూల ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలకు న్యాయం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ కోరారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) కనిగిరి జోనల్ సమావేశం స్థానిక జోన్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల ప్రభావం, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో కీలకంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ముఖ్య అతిథిగా హాజరై సమావేశానికి నాయకత్వం వహించారు. జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఏపీటీఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు .ప్రతి ఉపాధ్యాయుడు సంఘం పట్ల నమ్మకం కలిగి ఉండాలని తెలిపారు. మన సమష్టి శక్తితోనే సమస్యలకి పరిష్కారాలు సాధ్యపడతాయని పేర్కొన్నారు.రాష్ట్ర కౌన్సిలర్ పీ.రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయ సంఘాలు మరింత చురుకుగా, వ్యూహాత్మకంగా ముందుకు సాగాలనీ , ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై అవగాహన పెంచుకొని, ఉపాధ్యాయుల మద్దతుతో కూడిన పోరాటం చేయడం అవసరం అని తెలియజేశారు. ఉపాధ్యాయుల పింఛన్, పీఆర్సీ, మధ్యంతర భృతి అంశాలపై చర్చ జరిపారు. మండలాల వారీగా సభ్యత్వ దృఢత, ఐక్యత పెంపుపై దృష్టి సారించాలని తీర్మానించారు. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో జరగబోయే అన్ని రకాల ఉద్యమాలకు విస్తృత మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశారు. ప్రభుత్వం వెంటనే 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, తెలుగు మీడియం కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కనిగిరి జోన్‌కి చెందిన ఏపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు తోట శ్రీనివాసులు, జెవిస్ ఆనంద్ బాబు, మచ్చ ప్రసాద్, నజీర్ బాషా, ఇండ్ల ప్రసాద్, పి మాలకొండయ్య, బి.హరిబాబు, ఒంగోలు వెంకటేశ్వర్లు, షేక్ హమ్మద్, యన్ రమేష్ బాబు, షేక్ హుస్సేన్, కె.రామ్మోహన్, పాకల శ్రీనివాసులు, జి.హరిబాబు, గోపాలకృష్ణ, యం రామారావు, యన్‌వి నారాయణ, సుబ్రహ్మణ్యం, డి.సుబ్బరాయుడు పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ యస్‌ఈ సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేష అలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో ఆదివారం శోభాయమానంగా భక్తులు అలంకరించారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మ వారికి రకాల పూలతో విశేషాలంకరణ చేశారు. దేవస్థానం ప్రాంగణమంతా పూలమాలలతో అలంకరణ చేశారు. దరిశికి చెందిన అమ్మవారు భక్తుడు కట్టేకోట హరీష్ అనే భక్తుడు అమ్మవారిని వివిధ రకాల పూలమాలలతో అలంకరింపజేశారు. ఇటీవల దేవస్థానం వద్ద భక్తులు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించగా హరీష్ భారీ వితరణ అందజేశారు.

## చీరాలలో బీచ్‌ల వద్ద డ్రోన్లతో నిఘా



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో సముద్రతీరాల వద్ద పోలీసులు డ్రోన్లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాడరేవు, రామాపురం బీచ్‌ల వద్ద పర్యాటకులు సముద్ర స్నానాలు చేస్తున్న సమయములో తరచూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. 15 మంది పోలీస్ సిబ్బంది బందోబస్త్ ఏర్పాటు చేసి డ్రోన్ల ద్వారా సముద్ర తీరంలో పర్యాటకులను అప్రమత్తం చేసి..సముద్రం లోతుకి వెళ్తున్న వారిని గుర్తించి హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ సముద్ర స్నానం చేసే సమయంలో పర్యాటకులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలతో వచ్చిన వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి బీచ్‌లో మునగ రాదన్నారు. ప్రధానముగా సముద్ర స్నానం చేసే సమయంలో పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి




పామూరు, మేజర్‌న్యూస్: కార్మికుల హక్కులను భవిష్యత్‌లో తీవ్రంగా ప్రభావితం చేయనున్న లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మె విజయవంతానికి ఆదివారం సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు కల్పించాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేయాలన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కోడ్స్ వెట్టి బానిసల చట్టాలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు కొమ్మలపాటి మాల్యాద్రి, షేక్ ఖాదర్ బాషా, సుల్తాన్, పి.శ్రీను, రాజ్యం, ఖాజావలి, నారాయణమ్మ, షేక్ అలాబక్స్, జాల అంజయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు, వై.విజయరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతమనేనిని కలసిన మల్లయ్య

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని పసుపు సైనికుడు ఒంగోలు పార్లమెంట్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలను వివరించారు.

# ఆక్రమణకు గురైన ఆర్‌అండ్‌బి రోడ్డు

- తరచూ ప్రమాదాలు
- ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు, తాళ్లూరు ఆర్ అండ్ బి రోడ్‌లో మలుపు వద్ద ఆక్రమణకు గురైంది. అధికారుల అలసత్వం వలన ఈ రోడ్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఆ రోడ్లో ముండ్లమూరు సమీపంలో ఆర్ అండ్ బి రోడ్ మార్జిన్ కూడా ఆక్రమించుకున్నారు. మలుపు వద్ద మార్చిన రోడ్డు మార్జిన్ను ఆక్రమించుకోవడంతో ఎదురు ఎదురుగా వస్తున్న వాహనాల కనపడక అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు అసలే మూలమలుపు ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడం దీనికి తోడు అధికారులు ప్రమాద సూచికల బోర్డులు ఏర్పాటు చేయకపోవడం అదే తడువుగా రోడ్డు మార్జిన్ ఆక్రమించుకొని గట్లు వేసి మడులు వేయడంతో మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనపడక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకో లేదని ప్రజలు అంటున్నారు. తాళ్లూరు ముండ్లమూరు ఆర్ అండ్ బి రోడ్‌లో మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆక్రమణకు గురైన రోడ్డును కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక గ్రంథాలయంలో ఆదివారం కథలు చదవడం మా కిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు కథలు చెప్పడం, చదివించడం జరిగినది. విద్యార్థిని , విద్యార్థులకు గ్రంథాలయం ఎంతో ఉపయోగ పడుతున్నదని, గ్రంథ పాలకుడు ఆర్ల భాస్కర్ రోజు గ్రంథాలయంకు వచ్చే అలవాటు చేసుకోవాలని కోరారు. ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి తెలియని విషయాలు తెలుసుకుని జ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.